
594



MADRAS
1950

# రక్తపు పంట

# సంఘవిద్రోహాల

# దౌర్జన్యకాండ

OFFICE OF THE REGISTRAR OF BOOKS
14 SEP 1950
MADRAS

S.No: 867
Acc.No: 21,773.

మద్రాసు

ప్రభుత్వ సమాచార ప్రచురణశాఖచే

ప్రచురితము.

1950

# సంఘవిద్రోహుల
# దౌర్జన్య పంథా

"……………నియంతృత్వం ద్వారా స్వాతంత్ర్యాన్ని, ద్వేషం ద్వారా ప్రేమను, దౌర్జన్య పంథా, విధ్వంసక చర్యల ద్వారా శాంతి సామరస్యాలను నెలకొల్పడానికి వీరు పూనుకున్నారు……………"

ఇవి, కమ్యూనిస్టులమని చెప్పుకుంటూ దేశంలో కొందరు సంఘ విద్రోహులు అవలంబిస్తున్న విధానాన్ని గురించి ఒక ఆధునిక రచయిత సంగ్రహంగా చెప్పిన మాటలు.

దేశంలో అరాచకాన్ని రేకెత్తించే ఉద్దేశ్యంతో ప్రజలలో భయోత్పాతాన్ని కలిగించడానికి కొన్ని సంఘ విద్రోహక శక్తులు సాగిస్తున్న విధ్వంసక కార్యక్రమాన్ని గూర్చి యింతకంటె చక్కని, నగ్నసత్య నిరూపకమైన మాటలలో చెప్పడం కష్టం.

ఇటీవల మరీ కమ్యూనిస్టుల ప్రమాదం శృతిమించి రాగాని పడుతుందా అన్న భయాందోళనలు రోజురోజుకూ అధిక మౌతున్నాయి. దీనిబట్టి సంఘ సంక్షేమానికి, రాష్ట్ర శాంతి భద్రతలకు తీవ్ర భంగం వాటిల్లిందని వేరే చెప్ప నక్కరలేదు. మన రాష్ట్రంలో ముఖ్యంగా కొన్ని ప్రాంతా ల్లోనే ఈ అఘాయిత్యాలు జరుగుతున్నప్పటికీ, అవి జరిగే విధానాలనుబట్టి అచిరకాలంలోనే యివి రాష్ట్రమంతటా వ్యాపించే ప్రమాదం గన్పిస్తున్నది. వీరి హింసాత్మక చర్య లను నిరూపించే సంఘటనల నెన్నింటినో ప్రతిరోజూ పత్రి కలలో చూస్తూనే వున్నాము. ఈ భయానక సంఘటనలను తలచుకుంటేనే రక్తం ఘనీభవించి పోతుంది. ఈ దుష్ట శక్తులకు అసలు మానవత్వమనేది వున్నదా అని సందేహం జనిస్తుంది. హింసాప్రపూరిత చర్యలంటే ఈ ముష్కరులకు మంచినీళ్లప్రాయం. తోడి మానవులను ముక్కలు ముక్క లుగా నరకడం, వీరికి ఉల్లిపాయలను తరగడంకంటే తేలిక. వీరి కిరాతక చర్యలు ప్రాచీన కథలనాటి థగ్గులు, పిండా రీల దారుణ కృత్యాలను మరిపిస్తున్నవి. వీరి దృష్టిలో



అమూల్యమైన వస్తువంటూ ఏదీ లేదు. మానవ ప్రాణాలను నిలువున తీయడం, ఆస్తులను కొల్లగొట్టడం, సంఘాన్ని విచ్ఛిత్తి చేయడం వీరి మహదాశయం. ప్రజల బాగోగులతోను, దేశ స్వాస్థ్యంతోను వీరికి నిమిత్తంలేదు. రాకపోకలను స్తంభింపజేసి, తన్మూలంగా అరాచకాన్ని రేకెత్తించి, పరిపాలన చక్రాన్ని భగ్నంచేసి, తద్వారా దేశంలో కరువు కాటక పరిస్థితులను సృష్టింపజేసి ఆమీదట దేశాధికారాన్ని చేబట్టడం వీరి ఏకైకలక్ష్యం.

ఈ లక్ష్యాన్ని సాధించడమనే పిచ్చి పట్టుదలతో వీరు సాగించే అమానుష కృత్యాలు వీరికి రోతపుట్టించడం లేదు. వీరు ప్రదర్శించే దేశభక్తి తమ దేశానికి కాదు, వీరు చూపించే భక్తి, విశ్వాసాలు తమ జాతికికాదు, తమ నాయ కులకు కాదు, వీరు వెల్లడించే క్షేమ స్వజాతీయులకు కాదు, స్వదేశీయులకుకూడా కాదు. వీరు నిజంగా తమనాయకుల యందు భక్తి విశ్వాసాలు గలవారైతే, దేశమంటే భక్తిగల వారైతే, దేశశాంతి భద్రతలకు భంగం వాటిల్లజేసే దుశ్చర్యల కెప్పటికీ పాల్పడరు.

పేదసాదల విమోచకులమనీ, కార్మికుల రక్షకులమనీ డప్పు వాయించుకుంటూ, దేశంలో పలుచోట్ల, హత్యలు, లూటీలు, గృహ దహనములు విధ్వంసక చర్యలు జరుపుతున్నారు.

గడచిన కొన్ని మాసాలలో వీరు జరిపిన హింసాకాండ సంఘటనలను ఒక్కొక్కదాన్ని వివరిస్తే, ఒక పెద్దజాబితా గాగలదు. ఈ ప్రజాశత్రువులు జరిపిన అఘాయిత్యాలు కొన్నిమాత్రం క్రింద పేర్కొనబడ్డాయి. హింసాత్మకమైన తమ కార్యక్రమాన్ని అమలు జరపడంలో వీరి చేతలు యెంతవరకు వెళ్లినవో యివి విస్పష్టం చేయగలవు.

## దారుణ హత్యలు.

21_12_1949_వ తేదీ రాత్రి, కృష్ణాజిల్లా, తిరువూరు, నూజివీడు తాలూకా గ్రామాలపై, కమ్యూనిస్టులమని చెప్పుకునే దుండగులజట్లు జరిపిన దాడులలో 7 గురు గ్రామీణులు అసువులను గోల్పోయారు. వీరిలో ముగ్గురు తుపా



కులచే కాల్చబడ్డారు. ఇద్దరు బరిసెలతో పొడవబడ్డారు. మిగిలిన యిద్దరి గొంతులు కోయబడ్డాయి. ఈ దాడిలో ఈ కిరాతకులు ఒకయింట్లో చొరబడి యింటిలోని వారిపై నలుదిక్కులనుండి తుపాకిగుండ్లవర్షం కురిపించి యింటికి నిప్పంటించారు.


కృష్ణాజిల్లా, కుడవ గ్రామం కరణం నందూరి పేరాజునూ, అతని 10 యేండ్ల కుమారిని ఈ కిరాతకులు హత్యజేశారు. ఈ పిల్లవాడు తన తండ్రిపక్కన వేరొక మంచం మీద నిద్రపోతువుండగా వీరి బరిసెలకు బలియయ్యాడు. ఈ కరణం, పోలీసులకు తమ రహస్యాల నందిస్తున్నాడన్న అనుమానంతో వారతనిని చంపివేశారు.

అన్నిటికంటె మరుపునకు రానిది, గత డిశెంబరు మాసంలో కృష్ణాజిల్లా సరిహద్దులో జరిగిన దారుణ సంఘటన. ఈ సంఘటన సందర్భంలో 5 గురు స్త్రీలు నిర్దాక్షిణ్యాంగా వధింపబడ్డారు. మరణించిన దౌర్భాగ్యులలో ఒక పూర్ణగర్భిణి, 75 ఏండ్ల ముసలమ్మ ఉన్నారు! ఈ దుష్టశక్తులు,

తుదకు తాము బలిగొనే దౌర్భాగ్యుల బంధువులనుకూడా విడిచిపెట్టిన పాపానబోని సందర్భాలెన్నో వున్నాయి.

గత ఫిబ్రవరి 19_వ తేదీన దాదాపు 25 గురు కమ్యూనిస్టులు కాకీదుస్తులను ధరించి, కజ్జలు, కత్తులతో కృష్ణాజిల్లా, ఆదెపూడి గ్రామంమీద దాడిచేశారు. పొలిమేరలో గ్రామరక్షణదళాన్ని ఎదుర్కొని వారిలో 7 గుర్ని గాయపర్చారు. తరువాత గ్రామంలో ప్రవేశించి, పరిసర ప్రాంతంలో మకాం చేస్తున్న పోలీసు సర్కిలు యినస్పెక్టరు పిలుచుకు రమ్మన్నాడని ఒక గ్రామీణుని వెలుపలకు తీసుకుపోయారు. తెల్లవారే సరికి అతని మృత కళేబరం ఊరు ప్రక్క మురుగు కాలువలో కన్పించింది.

పోలీసులకు తమ రహస్యాల నందిస్తూన్న ఒక గ్రామీణుని చంపనుద్దేశ్యంతో అతనికొరకు గాలిస్తూ, వెలుగడాం గ్రామంలో ఏ పాపం యెరుగని ఒక అమాయకపు ఉపాధ్యాయుని వీరు కత్తితో పొడిచారు. పాపం, ఈ ఉపాధ్యాయునికి నిజానికి పోలీసులతోగాని, కమ్యూనిస్టులతోగాని యే విధమైన సంబంధాలూ లేవు. రాత్రి పూట




దారుణ హత్యలు:

ఈ దురదృష్టవంతుని ప్రజాకంటకులు గొంతుకు ఉరిపోసి చంపివేశారు.
ఈ సంఘటన కృష్ణా జిల్లా, తూర్పు మురమురం గ్రామంలో జరిగింది.

☆


ఈ చిత్రంలో, కొందరు అమాయకపు గ్రామీణులు సంఘ విద్రోహక శక్తులచే ఊరు వెలుపలకు కొంపోబడి గొంతులు కోయబడి చంపబడ్డారు.



తుదకు తాము బలిగొనే దౌర్భాగ్యుల బంధువులనుకూడా విడిచిపెట్టిన పాపానబోని సందర్భాలెన్నో వున్నాయి.

గత ఫిబ్రవరి 19వ తేదీన దాదాపు 25 గురు కమ్యూనిస్టులు కాకీదుస్తులను ధరించి, కర్రలు, కత్తులతో కృష్ణాజిల్లా, ఆదపూడి గ్రామంమీద దాడిచేశారు. పొలిమేరల్లో గ్రామరక్షణదళాన్ని ఎదుర్కొని వారిలో 7 గుర్ని గాయపర్చారు. తరువాత గ్రామంలో ప్రవేశించి, పరిసర ప్రాంతంలో మకాం చేస్తున్న పోలీసు సర్కిలు యినస్పెక్టరు పిలుచుకు రమ్మన్నాడని ఒక గ్రామీణుని వెలుపలకు తీసుకుపోయారు. తెల్లవారే సరికి అతని మృత కళేబరం ఊరు ప్రక్క మురుగు కాలువలో కన్పించింది.

పోలీసులకు తమ రహస్యాల నందిస్తూన్న ఒక గ్రామీణుని చంపనుద్దేశ్యంతో అతనికొరకు గాలిస్తూ, వెలుగడాం గ్రామంలో ఏ పాపం యెరుగని ఒక అమాయకపు ఉపాధ్యాయుని కీరు కత్తితో పొడిచారు. పాపం, ఈ ఉపాధ్యాయునికి నిజానికి పోలీసులతోగాని, కమ్యూనిస్టులతోగాని యే విధమైన సంబంధాలూ లేవు. రాత్రి పూట




## దారుణ హత్యలు!:

ఈ దురదృష్టవంతుని ప్రజాకంటకులు గొంతుకు ఉరిపోసి చంపివేశారు. ఈ సంఘటన కృష్ణా జిల్లా, తూర్పు మురమురం గ్రామంలో జరిగింది.

☆

ఈ చిత్రంలో, కొందరు అమాయకపు గ్రామీణులు సంఘ విద్రోహక శక్తులచే ఊరు వెలుపలకు కొంపోబడి గొంతులు కోయబడి చంపబడ్డారు.






గృహ దహనములు, లూటీలు :

తత్ఫలితంగా అనేకులు పేద ప్రజలు నిలువనీడ లేకుండా అల్లాడిపోవలసిన దౌర్భాగ్య పరిస్థితి యేర్పడింది.

☆

విధ్వంసక కార్యక్రమం...

గ్రహాలను ధ్వంసం చేసి, విలువైన సామానులను, ఆభరణములను దుండగీండ్రు దోచుకున్న దృశ్యం.





యింటి అరుగుమీద దీపం వెలుగున పుస్తకం చదువుకొనుచున్న దురదృష్టవంతుడీ క్రూరులకు కమ్యూనిస్టు వ్యతిరేకిగా కన్పించాడు కాబోలు !

కుటుంబాలను సమూలంగా నిర్మూలించడం, ఈ రక్త పిపాసుల కార్యక్రమములో నొక భాగం. గత ఫిబ్రవరి 21-వ తేదీని గుంటూరు జిల్లా గ్రామ కరణంపై పగసాధించడానికి ఈ దుష్టశక్తులు నిశ్చయించుకున్నారేమో, అతని కుటుంబం మొత్తం పిస్తోలుగుండ్ల వర్షానికి బలియయింది. తమ శత్రువు భార్యకావడంచేత కాబోలు ఆ కరణం భార్యనుకూడా చంపివేశారు. ఈ సందర్భంలో ప్రాణభిక్ష పెట్టవలసిందని కాళ్ళా వేళ్ళాబడి ప్రాధేయపడినా వదలకుండా కాలేజీ విద్య నభ్యసిస్తూన్న ఆ కరణం కుమారునికూడా హతమార్చారు. అంతటితో ఊరుకున్నారా? ఈ కరణం ఇంటిలో ప్రవేశించకముందు వరండామీద నిద్రపోతున్న ఒక హెడ్ కానిస్టేబులు వీళ్ల కళ్లబడ్డాడు. నిద్రపోతున్నవాణ్ణి నిద్రపోతున్నట్లే చంపివేశారు. 1949 ఆగష్టు 3-వ తేదీని తూర్పు గోదావరిజిల్లా ఒక

గ్రామ మునసబును బరిసెలతో కుళ్లబొడిచి చంపి, అతని యింటిలోని రూ. 6,000 ల విలువగల డబ్బును, నగలను దోచుకున్నారు.

## లూటీలు, దోపిళ్లు, గృహ దహనాలు,

ఇక లూటీ, దోపిడీ, గృహ దహనాలవిషయం చెప్ప నక్కరలేదు. పరుల ఆస్తి పాస్తులలో వీరికి కేమాత్రం విలువ కనిపించదు. ఇతరుల ఆస్తులు తమవేనని వారి భావం. ఆస్తి పాస్తులను తమ స్వాధీనం చేసుకోవడంలో వారిని ప్రతిఘటించే వారెవరికైనాసరే - చివరకు స్త్రీలనుకూడా - చిత్రవధచేసి రక్తపాతం జరిపిస్తారు. ఇందుకు అణుమాత్రమైనా వెనుకాడరు. ప్రజల ప్రాణహరణమంటే వీరికి చీమ కుట్టినంత మాత్రమైనా కాదు. ప్రజల ఆస్తి పాస్తులను కొల్లగొట్టడంలో వీరవలంబించే విధానాలను క్రింది ఉదాహరణలు నిరూపిస్తాయి.

ముందు పేర్కొన్న కృష్ణాజిల్లా నూజివీడు గ్రామాల దాడులలో వీరు దాదాపు లక్షా, నలుబదివేల రూపాయిల



రొక్కం, సొమ్ములు అపహరించారు. ఇక తుపాకులు, మందుగుండ్లు సంగతి చెప్పనవసరమేలేదు. గత మార్చి 11-వ తేదీని రూ. 60,000 లను దోపిడి చేశారు. 1949 డిశంబరు 21-వ తేదీని బలవంతంగా స్త్రీల సొమ్ములను లాగుకున్నారు. పరమ పవిత్రమైన మంగళసూత్రాలనుకూడా త్రెంచుకుపోయిన సందర్భాలుగూడా వున్నాయి. నీతి నియమాలు, దయాదాక్షిణ్యాలు లేని జనకంటకులకు మంగళ సూత్రాలు ఏపాటివి?

పశ్చిమ గోదావరిజిల్లా కంచిమాను గ్రామ మునసబు, వారి శతృబృందం జాబితాలో చేర్చబడ్డాడు. తత్ఫలితంగా గత జనవరి 15-వ తేదీని అతని యింటిపై దాడిచేశారు. అదృష్టవశాత్తు సమయానికి మునసబు యింటిలో లేడు. ఇక చూడండి తమపగ ఎలా సాధించుకున్నారో! ఇంటిలోని సామాగ్రినంతా ధ్వంసంచేసేశారు. కొన్ని మంచాలు, కుర్చీలు, విపరీతమైన బరువుగా నుండుటచే కాబోలు వాటిని యెత్తుకు పోవడానికి వారికి సాధ్యమయ్యింది కాదు. విలువైన కొన్ని సామానులను, కొంత రొక్కాన్ని ఎత్తుకు పోయారు.

ప్రజలకు అమిత నష్టాన్ని, బాధను కలుగజేయడం వారి కార్యక్రమంలో ఒక భాగమని వేరే చెప్పవవసరంలేదు. ఎందుకంటే, ఒకప్రక్క ఆకలితో అలమటించే బీదలను బాధా విముక్తులను చేయడమే తమ పరమావధి యని డప్పు వాయించుకుంటూ, మరోప్రక్క వేలకొలదీ బీదప్రజలకు ఉపయోగపడగల ఆహార పదార్థాలను ధ్వంసం చేస్తున్నారు. ఈ నష్టం కృష్ణాజిల్లాలో అధికంగా సంభవించింది. అక్కడ మాశూలుకు సిద్ధంగానున్న వరికుప్పల నెన్నింటినో తగల బెట్టేశారు.

ప్రజల ఆస్తిపాస్తులు, ఆహార పదార్థాలేకాదు, చివరకు ప్రైవేటు ఆస్తులుకూడా ఈ దుర్మార్గుల కళ్లుకుట్టాయి. లేకపోతే పాపం పుణ్యం ఎరుగని, నిర్జీవమైన విగ్రహాలు వీళ్లకేమి హానిజేశాయి చెప్పండి. తిరుచినాపల్లిలో ఇటీవల స్థాపింపబడ్డ అహింసాయోగి గాంధీమహాత్ముని విగ్రహాన్ని ఆకారం లేకుండా చెడగొట్టివేశారు. ఈ సంఘటన 1949 సెప్టెంబరులో, అనగా కమ్యూనిస్టుపార్టీ నిషేధింప బడిన రోజున ప్రతిక్రియగా జరుపబడింది.



అక్రమ చర్యలను జరుపడంలో వీరు నాటుబాంబులు, కత్తులు, ఆసిడ్ బల్బులు, మొదలైనవానిని ఆయుధాలుగా ఉపయోగిస్తున్నారు. సాధారణంగా పిచ్చివాళ్లు కొన్ని కొన్ని సమయాల్లో రాళ్లు, కఱ్ఱముక్కలు మొదలైనవానిని ప్రజలమీద విసరడం కద్దు. కాని, వీరు పిచ్చివాళ్లకంటే అన్యాయం. కంటికి కనబడినవన్నీ వారికి ఆయుధాలే. చివరకు అవి ఎంత మరణాయుధములైనా కానివ్వండి.

## విధ్వంసక చర్యలు.

నిర్ణీత పథకం ప్రకారం వీరవలంబిస్తున్న కార్యక్రమాల్లో విధ్వంసక చర్యలు, ముఖ్యమైనవి. రైళ్లను పడగొట్టడం ద్వారా వీరు వందలాది అమాయకపు ప్రజల ప్రాణాలను బలిగొంటున్నారు. దుర్మరణానికి గురికావలసిన మహాపరాధం ఈ దురదృష్టవంతు లేమి చేసుకున్నారు?

కమ్యూనిస్టుల హింసా విధ్వంసక కార్యక్రమానికి సంబంధించిన సంఘటనలు ఈ మధ్య కుప్పలు కుప్పలుగా విన వస్తున్నాయి. వీటివల్ల ప్రజల ధన, మాన, ప్రాణాలకు అధిక

నష్టం సంభవించింది. మచ్చుకు కొన్ని ఉదాహరణలు చూడండి:—

మన రాష్ట్రానికి సంబంధించినంతవరకు ఈ సందర్భంలో ముఖ్యంగా మూడు రైలుప్రమాదాలను పేర్కొనవచ్చు. వీటిలో రెండు దక్షిణ యిండియా రైలుమార్గాలమీద, మూడవది యం. యస్. యం. రైలుమార్గంమీద సంభవించాయి. ఇందులో మొదటిది 1949 డిశంబరు 5-వ తేదీన మోరపూర్ జంక్షన్ సమీపంలోను, రెండవది 1950 ఫిబ్రవరి 17-వ తేదీన తూత్తుకుడి సమీపంలోను సంభవించాయి. మొదటి సంఘటనలో కొచ్చిన్ ఎక్స్‌ప్రెస్‌ను పడగొట్టడానికి, రెండవ సంఘటనలో ప్యాసింజరు రైలును పడగొట్టడానికి, ఈ దుష్టులు ప్రయత్నించారు. కాని అదృష్టవశాత్తు ఈ రెండు ప్రమాదాల్లోకూడ ప్రాణహాని యేమీ కలుగలేదు. ఇక గత మార్చి 3-వ తేదీన సూళూరుపేటవద్ద, కలకత్తా మెయిలుకు జరిగిన ఘోర ప్రమాదం అందరకు తెలిసిన విషయమే. అదృష్టవశాత్తు అట్టే ప్రాణహాని కలుగలేదు.



## జైలు సంఘటనలు.

ఒకపంక, వెలుపల, కమ్యూనిస్టులమని చెప్పుకునే యీ ద్రోహులు దురాగతాలను సాగిస్తుంటే, జైళ్ళలో బంధింపబడ్డ వీరి కామ్రేడులు ఊరుకున్నారా? తమ శక్తికొలదీ యెప్పటికప్పుడు జైలు నిబంధనలను ధిక్కరిస్తూ, అందుబాటులో'నున్న జైలుసామగ్రిని నాశనం చేస్తూనేవున్నారు. వీటితోనే జైలర్ల తలలను పగులగొడుతున్నారు. వారి కాళ్ళను, చేతులను విరగగొడుతున్నారు. తమ నిర్ణీత పథకం ప్రకారం జైళ్లలో క్రొత్తగా ఈ పంథాను అవలంబిస్తున్నారు. జైళ్లలో నిర్బంధింపబడినప్పటికీ, ఆందోళన చేయడమనేది వారి కార్యక్రమాన్ననుసరించే జరుగుచున్నది. కడలూరు, సేలం, వెల్లూరు మొదలగు జైళ్లలో యిట్టి సంఘటనలు జరిగాయి.

ఈ సంఘటనలవల్ల రాష్ట్రానికి చాలా నష్టం సంభవించింది. అయితే ఈ నష్టాన్ని భరించవలసినవారు ప్రజలే గదా! కమ్యూనిస్టు నిర్బంధితులు, జైళ్లలో వసతులు కావాలని ఆందోళన మాత్రం మానలేదు. ఇక వసతులు యేర్పాటు

చేయు నుద్దేశంతో వారికి కుర్చీలు, బల్లలు, విద్యుద్దీపాలు యేర్పాటు చేయబడ్డాయా యిక చూడండి. జైలు సిబ్బంది ఎదుర్కొనడంలో కుర్చీ చెక్కలను, బల్బులను కజ్జలను ఆయుధాలుగా ఉపయోగిస్తారు.

రాజకీయ బాధితులుగా జైళ్లలో మన్నన పొందదలచిన వారు తాము ఖైదీలుగా నున్నంతకాలమైనా మర్యాదగా ప్రవర్తించాలి. హక్కులు కావాలని ఆందోళనచేసి వాటిని పొందిన తరువాత వాటి సహాయంతో జైలు క్రమశిక్షను ధిక్కరించడం, వసతులు కావాలని కోరుతూ వాటిని యేర్పాటు చేసినమీదట బల్లలు, కుర్చీలను జైలు సిబ్బంది మీద ప్రయోగించడం జరుగుతున్నది.

ఈ విధంగా ముఖ్యంగా గత 6 మాసాలనుండి ప్రజా శత్రువులు హింసాకాండను, విధ్వంసక చర్యలను సాగిస్తున్నారు. ప్రభుత్వంపట్ల బహిరంగంగా ప్రతికూల విధానంతో ప్రవర్తిస్తున్నారు.

వారిలక్ష్యం యేదైనప్పటికీ, హింసాప్రపూరితమైన వారి చర్యలను యే నాగరికత జాతిగాని, సంఘంగాని, రాష్ట్రం



పేదప్రజల విమోచకులమని డప్పువాయించుకుంటూ...
ఆహార పదార్థాల పెట్టెలను పడగొట్టుట ద్వారా వేలాదిపేద ప్రజల కడుపు కొట్టినారు.

☆

విధ్వంసక చర్యలంటే ఈ జనకంటకులకు మంచినీళ్ల ప్రాయం.





నేటికిని మరపునకు రానిది—సూళూరు పేట రైలు ప్రమాదం.

☆

రైలు పెట్టెలు ఏ విధంగా తుత్తునియలయిపోయినవో చూడండి.





గాని సహించదు. ప్రభుత్వం యిట్టి దుష్టశక్తులను ఎదుర్కొని, తలయెత్తిన చోటెల్లా అరాచకాన్ని అణచివెయ్యడానికి సర్వదా సిద్ధమే. అయినా సమష్టిగా, సమైక్యతతో యిట్టి దారుణచర్యలను ప్రతిఘటించి ప్రభుత్వానికి తోడ్పడ వలసిన బాధ్యత రాష్ట్ర ప్రజలపైనకూడా వుంది. ముఖ్యంగా పల్లెపట్టులలో, పోలీసుబలం అందుబాటులో ఉండని ప్రాంతాల్లో, శాంతి భద్రతలను నెలకొల్పడంలో తమ విధిని అచ్చటి ప్రజలు బాగా గుర్తించి, ఈ దుష్టశక్తులను ఎదిరించడంలో ముందుకువస్తే వారు తమ రాష్ట్రానికేగాక, తమ దేశానికికూడా సేవను చేసినవారాతారు. లూటీలు, దోపిడీలు, గృహదహనాలు జరిగిస్తూ, పురుషులను, స్త్రీలను, బిడ్డలను, వృద్ధులను అతి దారుణంగా చిత్రవధ చేసేవారు పేదలకు గాని ప్రజలకు గాని సన్నిహితులు కాజాలరు. పైపెచ్చు, వారు తప్పక దేశద్రోహులు, ప్రజా శత్రువులే అగుదురు. వారి విషయంలో మనం అప్రమత్తతతో మెలగడం అవసరం. మన దేశంలో వీరి అఘాయిత్యాలకు తావు లేదని మనం వారికి బుద్ధిచెప్పవలసి వుంది. ఈ సంఘ విద్రోహ



నేటికిని మరుపునకు రానిది—సూళూరుపేట రైలు ప్రమాదం.

☆

రైలు పెట్టెలు ఏ విధంగా తుత్తునియలయిపోయినవో చూడండి.





గాని సహించదు. ప్రభుత్వం యిట్టి దుష్టశక్తులను ఎదుర్కొని, తలయెత్తిన చోటెల్లా అరాచకాన్ని అణచివెయ్యడానికి సర్వదా సిద్ధమే. అయినా సమష్టిగా, సమైక్యతతో యిట్టి దారుణచర్యలను ప్రతిఘటించి ప్రభుత్వానికి తోడ్పడవలసిన బాధ్యత రాష్ట్రప్రజలపైనకూడా వుంది. ముఖ్యంగా పల్లెపట్టులలో, పోలీసుబలం అందుబాటులో ఉండని ప్రాంతాల్లో, శాంతి భద్రతలను నెలకొల్పడంలో తమ విధిని అచ్చటి ప్రజలు బాగా గుర్తించి, ఈ దుష్టశక్తులను ఎదిరించడంలో ముందుకువస్తే వారు తమ రాష్ట్రానికేగాక, తమ దేశానికికూడా సేవను చేసినవారౌతారు. లూటీలు, దోపిడీలు, గృహదహనాలు జరిగిస్తూ, పురుషులను, స్త్రీలను, బిడ్డలను, వృద్ధులను అతి దారుణంగా చిత్రవధ చేసేవారు పేదలకు గాని ప్రజలకు గాని సన్నిహితులు కాజాలరు. పైపెచ్చు, వారు తప్పక దేశద్రోహులు, ప్రజాశత్రువులే అగుదురు. వారి విషయంలో మనం అప్రమత్తతతో మెలగడం అవసరం. మన దేశంలో వీరి అఘాయిత్యాలకు తావులేదని మనం వారికి బుద్ధిచెప్పవలసి వుంది. ఈ సంఘవిద్రోహ

శక్తులను సమూలంగా హతమార్చడంలో మనమేవిధమైన దయా దాక్షిణ్యాలను చూపరాదు. మనమంతా సమిష్టిగా నిలిచి ఈ దుండగులను ఎదిరించడానికి సర్వసిద్ధంగా వుండాలి. ఎంతో కష్టపడి సాధించిన ఆశయాలు, స్వాతంత్ర్యాది వ్యవస్థలూ, యిట్టి సంఘవిద్రోహ శక్తుల దురాగతాల మూలంగా మట్టిపాలు కాకుండా నిలబెట్టడంలో ప్రభుత్వానికెంత బాధ్యత వున్నదో స్వతంత్ర భారతపౌరులైన మీకుకూడ అంతే బాధ్యత వున్నదని మీరంతా గ్రహించాలి.

## నాయకుల అభిప్రాయాలు

మన
ప్రధాన మంత్రి:



"మన దేశపు కమ్యూనిస్టుల ఉద్దేశ్యం ఇండియాలో కమ్యూనిజాన్ని తీసుకురావాలని కాదు. ఏ వ్యక్తి గాని, యే దేశంగాని వీరి దౌర్జన్య విధానాన్ని అంగీకరించదు. వీరు నెలకొల్పబోయేది సరియైన కమ్యూనిజమే అయియుంటే, దానిని నే నెప్పుడూ నిరోధించి వుండేవాడిని కాను. మన ప్రజలకుగాని, దేశానికిగాని, వీరి కమ్యూనిజంతో యే విధమైన ఉపయోగమూ లేదు. దేశాన్ని బలహీనం చేయడమే వీరి లక్ష్యం. దేశంలో అశాంతిని, అల్లకల్లోలాన్ని, నిరు



ద్యోగ సమస్యను, లేమిని కలిగించడమే వీరి ఆశయమని అర్థమౌతుంది. దీనివల్ల దేశప్రజలకు సంప్రాప్తమయ్యేది దారిద్ర్యమే కాని మరేమీ కాదు. విప్లవ కార్యక్రమం ఫలితంగా దేశంలో కరువు కాటకాలు సంభవిస్తాయనీ, తత్ఫలితంగా ప్రజలు విప్లవచర్యలకు ఉద్యుక్తులౌతారని వీరి మూఢ నమ్మకం."

"కాని, ఇట్టి విధ్వంసక కార్యక్రమ మెప్పటికీ విప్లవ మనిపించుకోదని చరిత్ర చెబుతున్నది. ఇట్టి చర్యలవల్ల హిట్లరిజం, ఫాసిజం నెలకొల్పబడగలవే గాని ప్రజాస్వామ్యం మాత్రం కాదు. గాంధీమహాత్మునివంటి శాంతికాముకులు మాత్రమే శాంతియుత పద్ధతులద్వారా ప్రజల దృక్పథాన్ని మార్చగలిగి తద్ద్వారా దేశంలో మహత్తరమైన విప్లవాన్ని తీసుకురాగలరు. నిజమైన విప్లవకారుడు ప్రజల పరిస్థితులను అవగాహన చేసుకొని వాటికి అనుగుణంగా తన కార్యక్రమాన్ని నడిపిస్తాడే గాని, ప్రజల జీవనసమస్యకు, చివరకు వారి ధన, మాన, ప్రాణాలకే ముప్పు తీసుకురావడానికి ప్రయత్నించడు."

* * *

"నా జీవితకాలమంతా కమ్యూనిస్టు విధానానికి చాల వరకు సుముఖంగా వుండేవాడిని. కమ్యూనిజపు సహజ విధానాన్ని, దాని ఆచరణను విడిచిపుచ్చి, మన దేశంలో కమ్యూనిస్టుపార్టీ నేడు ఒక భయానకమైన పార్టీగా తయారయింది. విధ్వంసక కార్యక్రమంద్వారా అరాజకాన్ని రేకెత్తించి, తత్ఫలితంగా దేశాన్ని విచ్ఛిత్తిచేయడమే తప్ప, భారత కమ్యూనిస్టు పార్టీకి ఒక ఆశయం గాని, ఒక లక్ష్యంగాని లేదని కచ్చితంగా చెప్పగలను. ఇట్టి ప్రవర్తనను ఏ ప్రభుత్వంగాని సహించదు. చివరకు కమ్యూనిస్టు ప్రభుత్వం కూడ యిట్టి చర్యలను సహించదు. మద్రాసు రాష్ట్రంలోవలె, యింకా కొన్ని రాష్ట్రాల్లో కమ్యూనిస్టుపార్టీ అక్రమమైన పార్టీగా ప్రకటించబడింది. ఏవో కొన్ని ప్రాంతాల్లో తప్ప తక్కిన దేశంలోని అనేకప్రాంతాల్లో కమ్యూనిస్టుపార్టీ సక్రమమైనదిగనే పరిగణింపబడుతున్నది. ఇతర దేశాల్లో యిట్టి హింసాప్రపూరిత చర్యలు జరుగుతున్నపుడు ఆ దేశాలు ప్రతిక్రియగా అవలంబిస్తూన్న విధా



నాలకంటె, వీరి చర్యలపట్ల మనదేశం అవలంబిస్తూన్న విధానం చాలా తేలికయైనదని చెప్పవచ్చు."


—1950, జూన్‌లో పండిట్ నెహ్రూ
త్రివేంద్రం ప్రసంగంనుండి.

"భారత కమ్యూనిస్టుపార్టీ విధానం, దౌర్జన్యపూరిత హింసాకాండ ప్రాతిపదిక గలదని చెప్పడంలో యే మాత్రం సంశయమూ లేదు. అందువల్ల కార్మికులు మొదలగువారి అభ్యున్నతికి వీరి విధానము యేమాత్రమూ ఉపకరించదని చెప్పవచ్చు. దేశంలో అల్లకల్లోలాన్ని, భయోత్పాతాన్ని రేకెత్తించడానికి మాత్రమే యిది యుద్దేశింపబడింది. వారి విధానం బాగా జయవంతం కాలేదంటే దానికి వారి తప్పేమీలేదు. దాడులలో వీరు తీవ్రంగా ప్రతిఘటించబడ్డారు. అనేక సందర్భాల్లో వారికి తగినశాస్తి చేయబడింది. దానితో వారి పట్టుదల మరింత కరడుకట్టింది. ఇక తమవిధానంపట్ల ప్రజలవైఖరిని తెలుసుకోన ఉద్దేశించారు.

ఇక్కడ, అక్కడ వారు కొన్ని తిరుగుబాటులను తీసుకురావచ్చు. కాని, తను వినాశకార్యక్రమావలంబన ద్వారా ప్రభుత్వానికే కాక, సామాన్య ప్రజాబాహుళ్యానికి కూడ వీరు దూరమైపోతున్నమాట సత్యం."

—న్యూఢిల్లీలో పత్రికా ప్రతినిధుల సమావేశంలో
పండిట్ నెహ్రూ.

★



మన
ఉప ప్రధాన
మంత్రి :

"కమ్యూనిజం పేరుతో హత్యలు, దోపిడీలకు పాల్పడే యే యువకునీ విడిచిపుచ్చరాదు. అట్టి కార్యాలను ఎవరూ సహించరు. ఈ ప్రాంతాల్లో కొంతమంది కమ్యూనిస్టులమని చెప్పుకుంటున్నట్లు నేను విన్నాను. అట్టివారు నామమాత్రానికే గాని నిజానికి కమ్యూనిస్టులు కారు. ఆ రాజకీయముద్రకు వారు అర్హులుకారు. అసలు కమ్యూనిజం వేరు, మన దేశంలో కొంతమంది నెలకొల్పదలస్తున్న కమ్యూనిజం వేరు. ఇంగ్లాండులో కూడ కమ్యూనిజం వుంది. కాని ఆ

దేశంలోని కమ్యూనిస్టులు దోపిడీలు, హత్యలు చేయరు. రాకపోకలకు ఆటంకాలు కలిగించి విధ్వంసక చర్యలకు వారు పాల్పడరు. రైలుకమ్మీలను తొలిగించివేస్తే ఎన్ని ప్రాణాలు పోతాయో ఊహించండి! ఇటువంటి దారుణ కార్యాలను జరిపేవారిని మనం చూస్తూ ఊరుకోగలమా ? ప్రజల శాంతిభద్రతలను, ధన, మాన, ప్రాణాలను కాపాడే బాధ్యత మనపై లేదా ?

దేశం అన్ని మూలల్లోని రైలుమార్గాలమీద మనం పోలీసుకాపలా పెట్టలేం. రాకపోకలకు భిన్నం వాటిల్లడం సహించనూలేం. మన రాకపోకలకు విచ్ఛిత్తి యేర్పడితే, పరదేశాలలో మన కేమాత్రం పలుకుబడి వుంటుందో ఊహించండి. వర్తకం, పరిశ్రమలమాట అటుంచి, రాకపోకలకు భిన్నం వాటిల్లడంవల్ల దేశంలోని ఆహారపదార్థాల రవాణాకు అమితంగా నష్టం సంభవిస్తున్నది. ఇట్టి అరాజక పరిస్థితులను చక్కదిద్దుకోలేకపోతే, మనం సాధించిన స్వాతంత్ర్యానికి మనం అర్హులం కానేరము.”

మన పోరాటం కమ్యూనిజంతో కాదు. కమ్యూనిజ సిద్ధాంతాలను పాటించేవారితో అసలేకాదు. కాని, రాకపోకలను



స్తంభింపజేసి, హత్యలు, లూటీలు, గృహదహనాలు జరిపి తద్వారా దేశంలో అరాజకాన్ని రేకెత్తించదలచేవారితోనే మనం పోరాటాన్ని సాగించవలసివుంది. అయితే, సామాన్య శాసనంద్వారా ఈ దుండగులను అణచడం కష్టం. న్యాయశాస్త్రానికి బద్ధుడుకావడం ప్రతిపౌరుని ప్రధాన కర్తవ్యం. న్యాయశాస్త్రానికి విరుద్ధంగా ఎవరైనా ప్రవర్తించినప్పుడు అట్టివారికి క్రిమినలు న్యాయశాస్త్రం అనువర్తించవలసి యున్నది.

—పార్లమెంటులో సర్దార్ పటేల్ ప్రసంగం.

“కొంతమంది యువకులు, హత్యలు, దోపిడీలద్వారా దేశంలో విప్లవాన్ని తీసుకురాగలమని భావిస్తున్నారు. ఇది పెద్ద పొరపాటు. అదృష్టవశాత్తు మనం కేంద్రంలో మిక్కిలి బలిష్టమైన ప్రభుత్వాన్ని నెలకొల్పగలిగితిమి. ఇట్టి చర్యల ద్వారా ఇట్టి ప్రభుత్వాన్ని కూలదోయడమన్నది పిచ్చి భ్రమేకాని మరేమీకాదు. ఇండియా చైనాదేశంవంటిది కాదని అట్టివారు తెలుసుకోవాలి. మనకు బలమైన పరిపాలనవున్నది. కాని యిట్టి బలాన్ని మన దేశప్రజలను అణచివేయడంలో ప్రయోగించరాదు. అట్టి గత్యంతరం యేర్పడితేనే కాని, మన మా పనికెప్పటికీ పూనుకోము.”

"దేశంలోని అన్ని ప్రాంతాల్లోను సమగ్రమైన పరిపాలనను సాగించవలసిన బాధ్యత మనమీద వుంది. నేడు మనదేశం ఒకే ఒక బలవత్తరమైనదిగా నిర్మించబడింది. దీని చరిత్రలో యిట్టి సంఘటన యెప్పుడూ జరిగి వుండలేదు. ఈ ఐక్య భారతదేశం ప్రపంచ ప్రజలందరి మన్ననలను బడసేటట్లు, మన మింకను దీనిని బలవత్తరం చేయవలసి వుంది.

"అందువల్ల, పెడదారులనుపట్టే యువకులందరికీ నేను మరొకసారి హెచ్చరికనిస్తున్నాను. ఇండియా యేవిధమైన పరదేశ వ్యూహాలకు లొంగబోదని వారికి గట్టిగా చెబుతున్నాను.

"మతసంబంధమైన హింసలకు తాళలేక చాలామంది పరదేశాల ప్రజలు మనదేశంలో తలదాచుకున్నారు. ఇక్కడవారు సుఖంగా జీవిస్తూ గృహాలనుకూడా నిర్మించుకున్నారు. మనదేశం సహనానికి స్థావరము. యశఃకాయుడైన బాపూజీ మరణపర్యంతం బోధించినది ఈ సహనమే."

—1950 మే నెలలో ఎర్నాకులంలో
సర్దారు పటేల్ ఉపన్యాసం.

ముఖ్య మంత్రి
శ్రీ పి. ఎస్.
కుమారస్వామి
రాజా :



"దాదాపు రెండేళ్లకు పైగా, కొందరు సంఘవిద్రోహులు బయలుదేరి, నానా హింసాకాండకూ, విధ్వంసక చర్యలకూ పాల్పడుతూ రాష్ట్రంలో అరాచకాన్ని రేకెత్తించే ఉద్దేశ్యంతో ప్రజలలో భయోత్పాతాన్ని గల్పిస్తూ, ప్రభుత్వంపట్ల బహిరంగంగా ప్రతికూలవిధానంతో ప్రవర్తిస్తున్నారు. సంవత్సరాలకొద్దీ గాంధీమహాత్ముడు బోధించిన బోధనలు వీరి కేవిధమైన హృదయపరివర్తనను తీసుకురాలేకపోవడం శోచనీయం! అహింసా సిద్ధాంతాన్ని పూజ్య

వినియోగిస్తే, అతి నీచాతినీచ
బాపూజీ ఉత్తమసాధనగా ఈ దుండగులకు
మైన హత్యలు, దోపిడీలు, గృహ దహనాలు మానవత్వమనేది
సాధనాలయ్యాయి. అసలీ కిరాతకులకు సందేహం జనిస్తుంది.
యేకోశాన్నయినా వున్నదా అనే

*
*
*

విధ్వంసక చర్యలు ముఖ్యమైనవిగా
వారి కార్యక్రమంలో విధ్వంసక చర్యలనేవి మానవు డవలంబించే
వుంటున్నవి. ఈ విద్రోహ
నీచాతినీచమైన చర్యలలో ఒకటని చెప్పవచ్చు. వెను
శక్తులు ఇందుకు పాల్పడడానికి అణుమాత్రమైనా
దీయడంలేదు. పైపెచ్చు విధ్వంసక చర్యలలో, తత్ ఫలి
తంగా ప్రాణహాని సంభవించినాసరే, చూస్తూ ఆనందిస్తు
న్నారు. ప్రాణహాని వారికొక చీమకుట్టినంతయినా గాదు.

ఈ విధంగా తరచినకొద్దీ, ఈ విద్రోహకశక్తుల దుండ
గాలు కుప్పలు తిప్పలుగా కనబడతాయి. వీరివి కేవలం
సంఘవిద్రోహక చర్యలే కావు — మొత్తం జాతీయవిద్రోహక
చర్యలు ప్రజల బాగోగులతోను, దేశస్వాస్థ్యంతోను వీరికి
నిమిత్తంలేదు. ఏది ఎట్లయినా వీరికి లక్ష్యంలేదు. రాక
పోకలను స్తంభింపజేసి, తన్మూలంగా అరాచకాన్ని రేకె



త్తించి, పరిపాలన చక్రాన్ని భగ్నంచెయ్యడం, తద్వారా
దేశంలో కరువు పరిస్థితులను సృష్టించడం వీరి లక్ష్యం.

ప్రజల శ్రేయస్సు, భద్రతలకు భంగం కలుగకుండా
చూడడం ఏ ప్రభుత్వానికైనా కనీసధర్మం. అట్లాంటి
అత్యాచారాలకు గురికాకుండా ప్రజలను కాపాడడం ప్రభు
త్వపు ముఖ్యవిధి. మన ప్రధాని పండిట్ నెహ్రూ ఒక
సందర్భంలో చెప్పినట్లు ఇట్లాంటి పద్ధతులను సహిస్తే, ఏ
ప్రభుత్వంగాని, సాంఘిక జీవనంగాని సక్రమంగా సాగడం
దుర్లభం. మనమీ దుష్టశక్తులతో కటువుగా ప్రవర్తించక
పోయియుండినట్లయితే ఎంతో కష్టపడి దక్కించుకున్న
స్వాతంత్ర్య మీపాటికి ఛిన్నాభిన్నమైపోయి యుండేదని
చెప్పగలను.

ప్రభుత్వం ఇట్టి దుష్టశక్తుల నెదుర్కొని తలయెత్తిన
చోటల్లా అణచివెయ్యడానికి సర్వదా సిద్ధమే. అయినా
సమిష్టిగా, సమైక్యతతో యిట్టి దారుణ చర్యలను ప్రతిఘ
టించి ప్రభుత్వానికి తోడ్పడవలసిన బాధ్యత రాష్ట్రప్రజ
లైన మీపైనికూడా వున్నది. ఈ దుష్టశక్తులు అవలంబించే

మాయోపాయాలను ప్రజల ఎరుకలోనికి తీసుకువస్తే, వారు స్వయం యత్నాలమూలంగా ఈ సమస్యను ఎదుర్కోడానికి సులభతరం కాగలదు. ఇట్లనుట, ప్రజలు ఈ సమస్య ప్రాముఖ్యాన్ని సరిగా గుర్తించలేదని కాని సరిగా ప్రభుత్వంతో సహకరింపలేదనుట కాని నా యుద్దేశ్యం కాదు. మీదు మిక్కిలి ఈ దుష్టశక్తులు అవలంబించే హింసాపద్ధతులూ, విధ్వంసకచర్యలూ, ప్రజానీకంలో ఏవగింపు కల్గించినవనేందుకు ఎన్నో దృష్టాంతరాలున్నాయి.


ప్రతి రంగంలోనూ ఈ దుష్టశక్తులు తలపెట్టే సంఘవిద్రోహకచర్యలు కొనసాగకుండా మనమంతా అప్రమత్తతతో మెలగడం అవసరం. తమ లక్ష్యాన్ని సాధించే నిమిత్తం, ఎట్లాంటి పరిస్థితులనైనా వినియోగించుకునేందుకు వీరు వెనుదీసేవారు కారు. కడకు వీరు విద్యార్థులనుకూడా విడిచిపెట్టడం లేదు. తమ పద్ధతులకు అనుకూలంగా త్రిప్పుకొని తమ లక్ష్య సాధనకోసం వారిని వినియోగించుకుంటున్నారు. ఈ విధంగా పరిస్థితులను తమకు అనుకూలంగా వినియోగించుకోవడంలో వీరికి అత్యనుకూలరంగాలు కార్మిక, కర్షకలోకం.



తమకున్న శక్తినంతా సమీకరించుకొని ప్రభుత్వం ఈ సంఘవిద్రోహశక్తులుచేసే దుశ్చర్యలను అణచి తీరగలదని రాష్ట్రప్రధానిగా మీకు మరోమాటు హామీయిస్తున్నాను. మీది ప్రజాప్రభుత్వం. ప్రజాస్వామ్యపద్ధతులకు అతీతం కాకుండా, ఏ పార్టీయైనా సరే, శాంతిమార్గాలద్వారా, ప్రజాస్వామికసూత్రాల ననుసరించి, తమ విధానాలను వ్యక్తీకరించడాన్ని అడ్డుపెట్టదు. గాంధీజీ నాయకత్వాన నేనూ, మీరూ ఎన్నోయేండ్లు వాక్స్వాతంత్ర్యాది పౌరస్వత్వాల కోసం, పోరాటం సాగించినాము. పౌరస్వాతంత్ర్యమంటే ప్రజాక్షేమానికి విరుద్ధంగా నిర్బంధ దౌర్జన్యపద్ధతులను కొనసాగనివ్వడం కాదు. ఎంతో కష్టపడి సాధించిన ఆశయాలూ, స్వాతంత్ర్యాది వ్యవస్థలూ, ఇట్టి సంఘవిద్రోహశక్తుల దురాగతాల మూలంగా మట్టిపాలు కాకుండా నిలబెట్టడంలో ప్రభుత్వాని కెంత బాధ్యతవున్నదో స్వతంత్ర భారత పౌరులైన మీకుగూడా అంతే బాధ్యతవున్నదని మీరంతా గ్రహించాలని మీకు విజ్ఞప్తిచేస్తున్నాను.”

—ముఖ్యమంత్రి శ్రీ పి. యస్. కుమారస్వామిరాజా
రేడియోప్రసంగంనుండి

శ్రీ యం.
భక్తవత్సలం:



“రాజకీయసంస్థ అనే ముద్రతో యెటువంటి దారుణ కృత్యాలనైనా చేయవచ్చునని రాష్ట్రంలో కొంతమంది సంఘవిద్రోహకశక్తుల భావన. విధ్వంసక చర్యలను సాగించి ప్రజలను భయోద్రిక్తులనుగా చేయడంలో వీరికి వీరే సాటి. స్వలాభంకోసమే ఈ దుష్టశక్తులు రాష్ట్రంలో హత్యలు, లూటీలు, గృహదహనాలు సాగిస్తున్నారన్న సత్యాన్ని ప్రజలు గ్రహించారు. ప్రజాస్వామ్య పరిపాలనను పూర్తిగా తుడిచిపెట్టి దేశంలో అరాచకాన్ని రేకెత్తించడమే వీరి లక్ష్యం.



పూజ్య బాపూజీ అన్నట్లు కీడును మన శక్తినంతా కేంద్రీకరించి ప్రతిఘటించవలసివుంది. సాంఘిక జీవితానికి చిచ్చుపెడుతూవున్న ఈ వినాశనాన్ని ఆదిలోనే అంతరింపజేయడంలో మనమేమాత్రం అలసత్వంజూపినా ఇది సంఘాన్ని విచ్ఛిత్తిజేయగలదు.

—సమాచారశాఖా మంత్రి శ్రీ యం. భక్తవత్సలం
రేడియోప్రసంగంనుండి.



శ్రీ బెజవాడ
గోపాల రెడ్డి:

"మన రాష్ట్రంలో దాదాపు రెండేళ్ళనుండి విపరీత పరిస్థితి యేర్పడినది అక్కడక్కడ రాష్ట్రములో, ఏదో ఒకమూల, అప్పుడప్పుడు జనకంటకులు, సంఘశత్రువులు తలయెత్తి చెలరేగుతున్నారు. సాధుజనులను హింసించుట, ప్రభుత్వమును ధిక్కరించుట, వీరికి పరిపాటియైనది.

*　　*　　*

"చాలకాలం ప్రభుత్వం వీరియెడల ఓపికగ, నిగ్రహముతో ప్రవర్తించినది. స్వాతంత్ర్యపు తొలిరోజులలో



వాక్యభావస్వాతంత్ర్యములకు పూర్తి అవకాశమిచ్చినది. కాని సంఘవ్యవస్థను ప్రభుత్వయంత్రమును నేలకూల్చుటకన్న పరమావధిలేని ఈ సంఘశత్రువులు ఈ అవకాశమును తమ వినాశకార్య ప్రచారమునకు స్వైరధోరణికి వినియోగించుకొన్నారు.

*　　*　　*

"దౌర్జన్యమువలన ఏ ప్రజలుగాని చిరకాలము లొంగియుండరు. ప్రభుత్వ దండవిధానము ముందు దుండగీండ్ర దౌర్జన్యము తాళజాలదు.

*　　*　　*

పోలీసు సిబ్బందిని బలపరచుటే కాక, ప్రజల వ్యక్తిక్షేమమునకు, సంఘక్షేమమునకు ప్రశాంత జీవనమునకు ప్రభుత్వవారు సర్వశక్తుల కృషి సల్పుచున్నారు. అనతికాలంలోనే, సత్వరమే, ప్రజల సహాయంతో ప్రభుత్వంవారు ఈ ఉపద్రవమును నిస్సందేహముగా నిర్మూలించగలరు."

—ఆర్థికశాఖామంత్రి శ్రీ బి. గోపాలరెడ్డి,
రేడియో ప్రసంగంనుండి

"భారత కమ్యూనిస్టుపార్టీవారు దేశంలో సాంఘిక విప్లవాన్ని తీసుకువస్తున్నామని, భ్రమపడుతున్నారు. అందుకు వారు దేశంలో విధ్వంసక విధానాన్ని అనుసరిస్తున్నారు. హింసావిధానాలవల్ల వారు గత రెండుసంవత్సరాల్లో సాధించిన ఫలితం శూన్యం. వారి చర్యల అనర్థకం అందరికీ విదితమే. కమ్యూనిస్టు పార్టీకి అందువలన అపఖ్యాతి కలుగుటేకాక, వారిలోని ఐకమత్యంకూడా చెడింది"

ఈ సందర్భంలో, కమ్యూనిస్టు వ్యూహంలో లోగడ కలిగిన మార్పులను గురించి శ్రీ జయప్రకాశనారాయణ్ యిలా అన్నాడు:—

"రష్యా పద్ధతులమీద మన దేశంలో విప్లవాన్ని తీసుకురావాలన్న, అది తప్పక విఫలమవుతుంది. మన దేశపు కమ్యూనిస్టుల పంథా ఈ విషయంలో విఫలమయిన తార్కాణం మనకు ఉండనేవుంది. అనుకున్నంతమాత్రంలో ఆయుధ తిరుగుబాటును తీసుకురావడం సాధ్యంకాదు. వీరింతవరకూ అవలంబించిన విధానం ఫలించకపోవుటచేత నేడు దానిలో మార్పు రావలసివచ్చింది. రష్యనుపద్ధతికి బదు



లుగా జాతీయ చైనావిధానాన్ని మనదేశంలో అలవరచడమే ఈ నూతనుపంథా ఉద్దేశ్యం. ఈ నూతనవిధానం ప్రకారం, హింసాప్రపూరిత చర్యలకు స్వస్తి చెప్పబడుతుంది. పల్లెప్రాంతాల్లో కమ్యూనిస్టులు, గౌరవార్థకమైన విధానాన్ని అవలంబిస్తారట. తత్ద్వారా మధ్యతరగతి ప్రజల విశ్వాసాన్ని చూరగొనాలని వారి ఉద్దేశ్యం. ఇదే సమయంలో, దేశంలో ఎఱ్ఱస్థావరాన్ని నెలకొల్ప నాశయంతో ఆయా గ్రామీణప్రాంతాల్లో దౌర్జన్యచర్యలను ఉధృతం చేయాలనికూడ వారి ఆశయం. తత్ఫలితంగా మనదేశాన్ని 'ఎఱ్ఱ ఇండియా'గా మార్చివేయాలని వారి భావన.

* * *

"ఈ పద్ధతికూడ విఫలం కావడం తథ్యం. రిపబ్లిక్ ఇండియాకు, జారిస్టు రష్యా, చైనా దేశాలకు గల వ్యత్యాసమే దీనికి కారణం. ఉత్తరాన హిమాచల పర్వతాలు మొదలు దక్షిణాన కామరిన్ అగ్రంవరకూ మనదేశంలో కేంద్రప్రభుత్వపు అధికారం చెలాయించబడుతున్నది. మనకు కేంద్రసైనికబలం వుంది. భారతరాజ్యాంగ శాసనసభ

మనకు ప్రజాస్వామ్య రాజ్యాంగాన్ని తయారుచేసింది. మనకు వయోజన వోటింగుహక్కు వుంది. వ్యతిరేక పార్టీలు, హింసాప్రపూరిత చర్యలకు దిగకుండా, దేశంలో వ్యవహరించవచ్చు. వచ్చే సంవత్సరంలో సామాన్య ఎన్నికలు జరుగబోతున్నాయి."

ఈ పరిస్థితుల్లో భారతదేశంలో ఎట్టి స్థావరాన్ని నెలకొల్పడం అసాధ్యం.

"మావో-సి-టుంగ్ విధానాన్ని అనుసరించవలసిందని ఇండియా కమ్యూనిస్టులకు లోగడ యివ్వబడ్డ ఆదేశాన్ని బట్టిచూస్తే, రెండున్నర సంవత్సరాలనుండి ఆ పార్టీ అవలంబిస్తున్న విధ్వంసక విధానం పూర్తిగా విఫలమయ్యిందనే గ్రహించాలి. దేశంలోని ప్రజాస్వామ్యశక్తులు నిర్దుష్టంగాను, పటిమతోను పనిచేసిననాడు, దేశంలో ఫాసిజాన్ని నిరోధించి, ప్రజాస్వామ్యాన్ని నెలకొల్పడానికి అవకాశమేర్పడగలదు."

మద్రాసులో జరిగిన అఖిలభారత సోషలిస్టు మహాసభ ప్రతినిధుల సమావేశంలో తన కార్య



దర్శి నివేదికపై మాట్లాడుతూ శ్రీ జయప్రకాశ్ నారాయణ్ యిలా వక్కాణించాడు:—

కమ్యూనిస్టులు తిరిగి ప్రజలయెదుటకు రావటానికి ఒక యెత్తు యెత్తుతున్నారు. వారి ఎత్తులు అగమ్యగోచరాలు. అయితే ఏ రూపంలో వారి యుద్యమం ప్రజలముందుకు వస్తుందో నే నిప్పుడు చెప్పలేను. వర్కర్ల పార్టీ అనో, కర్షకులపార్టీ అనో అది బైటికిరావచ్చు. అది అవలంబించే విధానంగురించి, ఎత్తులుగురించి కూడా యిప్పుడు మనం ఊహించడం కష్టం. కాని, యింతవరకు తను అనుసరించిన విధానం తనకే దెబ్బకొట్టిందని ఇప్పటి కమ్యూనిస్టుపార్టీ గుర్తించుకొన్నదన్నమాట వాస్తవం. ప్రజలలో తన పలుకుబడిని పోగొట్టుకొన్నది. అందువల్ల యిప్పుడు వేషం మార్చక పోతే అది తిరిగి ప్రజలలో ప్రవేశించడం దుర్లభం. మధ్యతరగతి ప్రజలలోకూడ చొరబడడానికి కమ్యూనిస్టుపార్టీ తంటాలు పడుతున్నది. అంటే ప్రజాస్వామికపక్షంగా అది నిర్మాణం కాగోరుతున్నది.

*   *   *

"కాని అది పైకిమాత్రమే. దాని ఆదర్శం అంతర్జాతీయతే. కమ్యూనిస్టుల పంథాప్రకారం "ప్రజాస్వామ్యం" అంటే దేశంలో ప్రజాస్వామిక సోషియలిస్టు సంఘాన్ని నెలకొల్పాలనిమాత్రం కాదు. ఇండియా సమస్యలను ఇండియాకు లాభదాయకమైన విధంగాకాక, అంతర్జాతీయ కమ్యూనిస్టు దృక్పథంతో అది చూస్తుంది. ఇండియా మేలుగాని, ఇండియా ప్రజల బాగుకాని కమ్యూనిస్టుపార్టీకి అక్కరలేదు. కమ్యూనిస్టు పార్టీ ఆదర్శాలకు ఇండియాను ఉపయోగించడానికే ఆ పార్టీ చూస్తుంది."

* * *

ఇండియాలో

# కమ్యూనిస్టుపార్టీ మాయోపాయాలు

'కాటో' సమీక్ష

## ఇండియాలో

# కమ్యూనిస్టుపార్టీ

# మాయోపాయాలు

### 'కాటో' సమీక్ష

1950 జనవరి 27-వ తేదీన, రుమేనియాలోని బుకారెస్టు నగరాన్నుండి కమ్యూనిస్టు సమాచార పీఠం (కోమిన్‌ఫారం) చే ప్రచురించబడ్డ పత్రికలో "శాశ్వత శాంతి", "ప్రజా రాజ్యం" అనే డాంబికమైన శీర్షికలక్రింద భారత కమ్యూనిస్టు పార్టీని తీవ్రంగా విమర్శిస్తూ ఒక వ్యాసం ప్రకటించబడింది. దానితో ఆ పార్టీ విధానంలో ఏదో ఒక మార్పు తప్పదని అంతా అనుకుంటూ వచ్చారు. తరువాత వెలువడ్డ కమ్యూనిస్టు ప్రకటనలుకూడ అందుకు అనుగుణంగానే మారాయి. వీటిలో హృదయం మారాలనిగాని, మారుతుందనిగాని యెక్కడా లేదు. పార్టీ అనుసరిస్తున్న విధానాల్లోమాత్రం మార్పు రావచ్చునని ఈ ప్రకటనలవల్ల



వ్యక్తమయింది. అయితే, యిప్పుడు భారత కమ్యూనిస్టులు అనుసరించబోతున్న నూతన విధానంయొక్క స్వరూపాన్ని ప్రజలు తెలుసుకోవలసిన అవసరం ఎంతైనా వుంది.

### 'ప్రజాయుద్ధం' నినాదంలోని రహస్యం.

భారత కమ్యూనిస్టుపార్టీ నూతన విధానాలను విమర్శించడానికి ముందు, వీరు యింతవరకూ అనుసరించిన విధానాల స్వరూపాన్ని గురించి తెలుసుకోవడం అవసరం. 1939 సం॥ సెప్టెంబరులో స్టాలిన్ హిట్లరుతో ఒక ఒడంబడిక చేసుకున్నాడు. ఇంగ్లాండు జర్మనీమీద యుద్ధాన్ని ప్రకటించింది. ఇక ప్రపంచంలోని కమ్యూనిస్టులంతా ఆ యుద్ధాన్ని సామ్రాజ్యవాదులు ప్రకటించిన యుద్ధంగా ప్రచారం చేయడం ప్రారంభించారు. భారత కమ్యూనిస్టుపార్టీకూడా దీనికి సుముఖంగా నడిచింది. ఈ విధానం 1941 జూన్ 22-వ తేదీవరకు కొనసాగింది. ఆ రోజున హిట్లరు రష్యామీద దాడిచేశాడు. రష్యామీద యుద్ధం ప్రారంభంకావడంతోనే భారత కమ్యూనిస్టునాయకులంతా దియోలీ నిర్బంధ కేంద్రంలో నిర్బంధించబడ్డారు. వారికి బ్రిటిష్ కమ్యూనిస్టు

పార్టీ నాయకుడు హారీసాలిట్ ఒక ఉత్తరం వ్రాశాడు. ఇంతవరకు యుద్ధాన్ని సామ్రాజ్యవాదులయుద్ధం అన్నాము కాని, యికముందు దానిని 'ప్రజాయుద్ధం' అనాలి అని భారత కమ్యూనిస్టు పార్టీకి ఆయన ఆ ఉత్తరంలో తెలియజేశాడు. ఆ రోజుల్లో హోం సభ్యుడుగావున్న రెజినాల్డు మాక్స్‌వెల్ ఆ వుత్తరాన్ని దివోలి కేంద్రంలో బంధితులైవున్న కమ్యూనిస్టు పార్టీ నాయకులకు అందజేశాడు. పార్టీ సభ్యులచే ఈ కొత్తమార్పును అంగీకరింపజేసేసరికి శ్రీ పి. సి. జోషి ప్రభృతులకు తలప్రాణం తోకకు వచ్చింది. ఆ తరువాత భారత కమ్యూనిస్టుపార్టీ యే విధంగా బ్రిటిషు ప్రభుత్వంతో చేతులుకలిపి పనిచేసింది; మహాత్మా గాంధీని, ఆయన ప్రారంభించిన 'క్విట్ ఇండియా' ఉద్యమాన్ని యేవిధంగా అప్రతిష్ఠలపాలు చేద్దామని ప్రయత్నించింది ఈ దేశంలో అందరికీ విదితమే.

## కలకత్తా సమావేశం.

భారత కమ్యూనిస్టు పార్టీ 1948 ఫిబ్రవరి 28_వ తేదీనాడు తిరిగి మరొక కొత్తవిధానాన్ని అవలంబించింది. ఈ



విధానంకూడ వీరి స్వంతం అని చెప్పడానికి వీలులేదు. 1948 ఫిబ్రవరి 26_వ తేదీనాడు కలకత్తాలో ఆగ్నేసియా యువజన మహాసభ అను మారుపేరుతో అంతర్జాతీయ కమ్యూనిస్టు ఏజంట్లు సమావేశమైనారు. దీనికి రష్యన్‌లు కూడ హాజరయ్యారు. భారత కమ్యూనిస్టుపార్టీ, ఆగ్నేయ ఆసియా కమ్యూనిస్టు పార్టీలు యికముందు యే విధానాన్ని అనుసరించవలసివుందో ఆ విధానం ఈ సమావేశంలో నిర్ణయించబడింది. ఈ నూతన విధానం తిరుగుబాటువిధానమనడానికి ఏ విధమైన సంశయమూ లేదు. ఇండియాలోను, ఆగ్నేయ ఆసియాదేశాల్లోను అంతర్యుద్ధాలను రెచ్చగొట్టవలెనన్నదే ఈ విధానోద్దేశ్యం. ఈ విధానం నిర్ణయించబడ్డ అనంతరం 1948 ఏప్రిల్‌లో బర్మాలోను, జూన్‌లో మలయాలోను, సెప్టెంబరులో ఇండోనీషియాలోను, తిరుగుబాట్లు, అంతర్యుద్ధాలు బయలుదేరాయి.

అంతర్జాతీయ కమ్యూనిస్టు ఏజంట్ల అనుశాసనాన్ని భారత కమ్యూనిస్టుపార్టీ కలకత్తా సమావేశంలో 1948 ఫిబ్రవరి 28_వ తారీఖున పార్టీ కాంగ్రెస్ ముందుపెట్టింది.

మార్చి 6-వ తేదీ వరకు ఈ కాంగ్రెస్ సమావేశమై పైఅను శాసనాన్ని ఆమోదించింది. ఈ క్రొత్తవిధానాన్ని అమలు జరపుటకై బి. టి. రణదివే పార్టీ కార్యదర్శిగా ఎన్నుకోబడ్డాడు. అదిమొదలు భారత కమ్యూనిస్టుపార్టీ నెహ్రూ ప్రభుత్వంతో ముఖాముఖి పోరాటానికి దిగింది. దేశపు ఆర్థికరంగాన్ని నాశనం చేయడానికి ప్రయత్నించింది. హత్యలుచేయడం, బాంబులను విసరడం, రైళ్లను పడగొట్టడం వారి దైనందిన కార్యాలుగా మారాయి. దోపిళ్లు, గృహ దహనాలు, స్త్రీ పురుషుల విచక్షణలేకుండా హత్యలు, పార్టీ కార్యక్రమంలో ముఖ్యమైన భాగాలైనాయి. విధ్వంసక చర్యలను పూనుకోవలసిందని పార్టీ సభ్యులకు యివ్వబడ్డ సలహాలు, "దేశంలో కమ్యూనిస్టుల హింసాకాండ" అను పేరుతో ఇండియా ప్రభుత్వ హోంశాఖవారిచే ప్రచురించబడ్డ కరపత్రంలో చేర్చబడ్డాయి. గత రెండు సంవత్సరాలుగా భారత కమ్యూనిస్టుపార్టీ ఈ విధ్వంసక విధానాన్ని దేశంలో పలుచోట్ల అమలుజరిపింది. కాని సర్దార్ పటేల్ శక్తిసామర్థ్యాలతో ఈ పార్టీ సర్వనాశన విధానాన్ని చాలావరకు అణచివేయగలిగాడు.



## ఇండియాపట్ల వైఖరి.

భారతదేశంలో కమ్యూనిస్టులకు ఉన్నబలం పరిమితం అని తెలిసికూడా అంతర్జాతీయ కమ్యూనిస్టు యేజంట్లు వీరిని ఈ విధంగా యెందుకు అనుశాసించారన్న ప్రశ్న రావచ్చు. ఈ ప్రశ్నకు ప్రత్యుత్తరం కావాలంటే రష్యన్ పత్రికలు ఆ రోజుల్లో యేమి వ్రాశాయో చూడాలి. మాస్కో రేడియో యెట్టి ప్రచారం చేసిందో తెలుసుకోవాలి. వాటినిచూచి తెలుసుకున్నట్లయితే, ఆ పత్రికలు, ఆ రేడియో, 1948 ఫిబ్రవరినుంచి నెహ్రూ ప్రభుత్వాన్ని ఒకేవిధంగా దుయ్యబెట్టడం ప్రారంభించాయని తెలుస్తుంది. చైనాలో మార్షల్ చాంగ్ ప్రభుత్వం పతనమైనదిమొదలు రష్యనులచే ఇండియాదేశం ప్రపంచంలో నెం. 3 శత్రువుగా పరిగణించబడింది. అంటే, అమెరికా, బ్రిటన్‌ల తరువాత భారతదేశమే వారికి విరోధదేశంగా కన్పించిందన్నమాట. నెహ్రూప్రభుత్వం పెట్టేబాధలు పడలేక భారతప్రజలంతా విముక్తికోసం రష్యామీద ఆశలు పెట్టుకొన్నట్లుగా ఈ ప్రచారం కొనసాగింది! 1949 జను

వరి 12-వ తారిఖున 'న్యూ టైమ్స్' అనే ఒక రష్యను పత్రిక భారతజాతీయ కాంగ్రెసును, భారత పెట్టుబడిదార్లకు, భూస్వాములకు, సంస్థానాధీశులకు ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టీగా చిత్రించింది. వీరంతా, జాతీయ కాంగ్రెసుద్వారా ఆంగ్లో-అమెరికను అభివృద్ధి నిరోధకులతో చేతులుకలిపి, భారత ప్రజానీకంమీద యుద్ధాన్ని సాగిస్తున్నట్లు ఆ పత్రిక ఒక వ్యాసాన్ని వ్రాసింది. భారత సోషలిస్టు పార్టీని 'ట్రడ్' అనే పత్రిక అభివృద్ధి నిరోధకుల తొత్తుగా వర్ణించింది. 1949 లో ఢిల్లీలో ఇండోనీషియా సమస్యను పరిశీలించేందుకు నెహ్రూ యేర్పాటుచేసిన అఖిల ఆసియా సమావేశాన్ని 'ప్రావ్దా' అనే పత్రిక విమర్శిస్తూ, ఆసియాను చిన్నాభిన్నం చేయడానికి వేస్తున్న యెత్తుగా వర్ణించింది. ఇండియా ఒక జాతీయ భూభాగమే కాదంటూ 'యంగ్ బోల్ష్విక్' అనే మరొక రష్యన్ పత్రిక వ్రాసింది. చివరకు, ఈ ప్రచారం ఎంతవరకు పోయిందంటే ఇండియా ఇంకా స్వతంత్రమైన దేశంకాదు; నెహ్రూ, పటేళ్లు ఆంగ్లో-అమెరికన్ సామ్రాజ్యవాదుల



ఏజంట్లు అనేదాకా పోయింది. ఇదంతా కన్నవారికి, విన్నవారికి, భారత కమ్యూనిస్టులు సర్వనాశన విధానాన్ని యింతవరకూ ఎందుకు అనుసరించవలసి వచ్చిందో అర్థమౌతుంది.

## నూతన ఆసియావిధానం.

భారత కమ్యూనిస్టు పార్టీ మళ్లీ తన విధానాన్ని యెందుకు మార్చుకుంటున్నదని ప్రశ్న జనించవచ్చును. ఈ ప్రశ్నకు జవాబు ఇది. చైనా కమ్యూనిస్టువశమైపోయింది. ఇక ఆగ్నేయ ఆసియా రాజ్యాలలో విశ్వవిహారం చేయడం యిక రష్యా ఎట్టి చైనాకు తేలికపని అయిపోయింది. పోతే యిప్పుడు ఈ ఆగ్నేయ ఆసియా రాజ్యాలమధ్య పరస్పర సహకారసంబంధాలను గాని, పరస్పర రక్షణసంబంధాలను గాని జరగకుండా చూడాలి. రష్యా విస్తృతీకరణ విధానం సరిగా అమలుజరగాలంటే ఇటువంటి సమిష్టిరక్షణ సన్నాహాలు ఆగ్నేయ ఆసియారాజ్యాలు చేసుకోకుండా

చూడాలి. అందుకు ఆగ్నేయ ఆసియా భూభాగంతో అంతగా సంబంధంలేని ఆసియా రాజ్యాలకు వాటిజోలి, సొంటిలేకుండా చెయ్యాలి. ఇట్లా చేయాలంటే ముఖ్యంగా సామమార్గాన్ని అనుసరించాలి గాని, భేదమార్గం పనికిరాదు. రష్యా యిట్టి విధానానికి 1949 చివరి రోజుల్లోనే మొదలు పెట్టింది.

1949_50 చివరి రోజుల్లో, ఆసియాలోని కొన్ని నూతన రాజ్యాలకు సంబంధించినంతవరకు, రష్యా విదేశవిధానం మార్పుచెందిందని చెప్పవచ్చు. పాకిస్థాన్‌తో రాయబారాలు మార్చుకోవడం విషయంలో అంతవరకు ఉన్న వివాదాన్ని సర్దుబాటు చేసుకోవడమే కాకుండా, లియాఖత్ అలీ ఖాన్‌నుఒకసారి రష్యాకు రావలసిందని ఆహ్వానించింది. హట్టా, సోకర్నోలను అంతవరకూ ఆడిపోస్తూవుండి, హఠాత్తుగా ఒకరోజున ఇండోనీషియాను గుర్తించింది. ఆ నాటి రష్యాలో ఇండియా రాయబారి శ్రీమతి విజయలక్ష్మి పండిట్‌కు లభ్యంకాని స్టాలిన్ దర్శనం ఆ తర్వాత



రాయబారిగా వెళ్లిన డా॥ రాధాకృష్ణన్‌కు సాధ్యమయింది. రష్యా ఈ విధంగా పైన పేర్కొన్న రాజ్యాలపట్ల తన విధానాన్ని మార్చుకొన్న కారణంగా భారత కమ్యూనిస్టు పార్టీ కూడ తన విధానాన్ని మార్చుకోవలసి వచ్చింది. కోమిన్ ఫారం పత్రిక ఆ విధంగా భారత కమ్యూనిస్టు పార్టీని అనుశాసించవలసి వచ్చింది. కోమిన్‌ఫారం పత్రిక ముఖ్యంగా ఆ వ్యాసంలో ఇండియా చైనాను అనుసరించవలసి వుంటుందని ల్యూ-షాన్-ఛి పేరుగల చైనా కమ్యూనిస్టు నాయకుడు చెప్పిన మాటలను పేర్కొన్నది. స్టాక్‌హోం కమ్యూనిస్టు శాంతిప్రణాళికమీద సంతకాలు చేయించడం భారత కమ్యూనిస్టుపార్టీ నిర్వచించవలసిన ప్రధానకార్యంగా అభివర్ణించింది. ఈ ప్రణాళికను చూస్తే అంతా శాంతి కోసమే ఈ ప్రయత్నం అన్నట్లు కన్పిస్తుంది. లోతుకు పోయిచూస్తే, రష్యా అనుసరిస్తున్న విధానాలను ఇంతముంది అంగీకరించాగని ప్రపంచానికి చూపడమే దీని ఉద్దేశ్యమైనట్లు వ్యక్తమౌతుంది.

## కోమిన్‌ఫారం అనుశాసనం.

ఈ సందర్భంలో భారత కమ్యూనిస్టు పార్టీ పత్రిక, "కమ్యూనిస్టు"లో 1950 ఫిబ్రవరి-మార్చి సంచికలో ప్రకటితమైన సంపాదకీయాన్ని పేర్కొనడం సముచితం. అందులో కోమిన్‌ఫారం అనుశాసన మేమిటో వివరించబడింది. ఆ సంపాదకీయంలో ఆ అనుశాసనం క్రిందివిధంగా వివరించబడింది:—

(1) భారత కార్మికవర్గం, సామ్రాజ్యవాద తత్వానికి, వారి బంటులకు వ్యతిరేకంగావున్న అన్ని వర్గాలతోను, పార్టీలతోను, మతాలతోను, చేతులుకలిపి, కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం క్రింద సమిష్టి సంఘటనకు పూనుకోవాలి. ఒక్క కమ్యూనిస్టు పార్టీకితప్ప మరియే యితరపార్టీకి మార్క్సుమతంగాని, లెనిన్‌మతంగాని అర్థంకావు. ఆ పార్టీకే విప్లవత్వం అంటే ఏమిటో తెలుసు. ప్రజాద్రోహులను ఎదుర్కొనగల్గినది ఆ పార్టీ ఒక్కటే.



(2) కమ్యూనిస్టుపార్టీ సాగించే విముక్తి ఉద్యమం ఫలించాలంటే సమయం అనుకూలంగా ఉండడం చూచి చైనాపద్ధతిమీద విముక్తిసైన్యాన్ని యేర్పాటుచెయ్యాలి. ఆ సైన్యంకూడా కమ్యూనిస్టుపార్టీక్రిందే వుండాలి.

## ద్విముఖ కార్యక్రమం.

పై రెండు విషయాలవల్ల ఇకముందు కమూనిస్టుపార్టీ విధానం రెండు రకాలుగా వుంటుందని వ్యక్తమౌతున్నది. ఇందులో మొదటిది సంయుక్త సంఘటన. రెండవది మరో కంటికి తెలియకుండా, ఆ సంయుక్త సంఘటనచాటున విముక్తి సైన్యాన్ని నిర్మించడం.

కోమిన్‌ఫారం యిచ్చిన ఈ అనుశాసనాన్ని భారత కమ్యూనిస్టుపార్టీ శిరసాధరించి తనకు యిండియాలో ప్రవర్తిల్లుతున్న పతనం ఏమీ అవగతముకాక, ఎంతో వెనుకబడి వున్నానని క్షమాపణ చెప్పుకొని, కోమిన్‌ఫారంకు ఒక సాష్టాంగ దండప్రమాణం చేసింది. "రెండు

తప్పులు" అన్న శీర్షిక క్రింద 'కమ్యూనిస్టు' పత్రికలో
ప్రకటితమైన వ్యాసంలో ప్రస్తుత భారత ప్రభుత్వాన్ని
కూలద్రోయడానికి తనకు యింతమాత్రం మార్గం గోచరించ
లేదని భారత కమ్యూనిస్టుపార్టీ రెండు చెంపలూ వాయించు
కొన్నది. ఇక శ్రీ పి. సి. జోషీకి పార్టీ నాయకత్వం
ఎక్కడవచ్చి పడుతుందో అని శ్రీ రణదీవ్ ఈ విధంగా
క్షమాపణ చెప్పుకొని, కాంగ్రెసును, సోషలిస్టు పార్టీని
పోరాడగలనని, గాంధీతత్త్వ ప్రాబల్యాన్ని దేశంలో చంప
గలనని ముందుకువచ్చాడు. ప్రస్తుతం దేశంలో పరిపాలన
సాగిస్తున్న "కాంగ్రెస్ ఫాసిస్టులకు" వ్యతిరేకంగా
పోరాడగలమని భారత కమ్యూనిస్టులు మాటయిచ్చారు.
ఈ పోరాటం కొంతవరకు బూర్జువా వర్గాన్నికూడా కలు
పుకు రాగలదని అన్నారు. అయినా ఈ బూర్జువా వర్గ
ములను తమకు అవసరమైనంతవరకు వినియోగించుకోవడమే
గాని, వారి నెన్నడూ దరిజేరనీయడం మంచిదికాదనికూడా
గుర్తించామన్నారు.



## ప్రజలతో సంబంధాన్ని ఏర్పరుచుకొనడానికి ప్రయత్నం.

పై విషయాలవల్ల భారత కమ్యూనిస్టులు అనుసరించగల
మార్గ మేమిటో స్పష్టంగా తెలుస్తున్నది. ఇంతవరకూ
కమ్యూనిస్టు పార్టీకి జనబాహుళ్యంతో యేవిధమైన సంబంధం
లేకుండా వుంది. ఇప్పుడు ఆ సంబంధాన్ని యేర్పాటు
చేసుకోడానికి వారు ప్రయత్నిస్తారు. అందుకు సామో
పాయమే మార్గంగా అనుసరిస్తారు. అందువల్ల కొంతమంది
విషయజ్ఞులుకాని మేధావులు వారిలో చేరుతారు. రాజ
కీయ అవకాశవాదుల సంగతి చెప్పనే అవసరములేదు. అదీ
కాక, యిట్టి విధానం అనుసరిస్తే 1951 లో జరిగే ఎన్నికల
నాటికి చట్టబద్ధమైన పార్టీగా తిరిగి దేశంలో తల ఎత్త
వచ్చు. ఈ లోపుగా ఇండోచైనా, మలయా, థాయ్
లాండ్, బర్మాలలో విద్రోహచర్యలు తీవ్రంగా సాగింపబడి,
ఆఖరికి ఆ తీవ్రతనంతా ఇండియాలో ప్రతిఫలింపజేయగల
సావకాశం లభిస్తుంది. అప్పుడు సంయుక్తసంఘటనలు

పోతాయి. చేరదీసి, బూర్జువావర్గాలకు స్వస్తిచెప్పడం జరుగుతుంది. ఈ లోగా ఈ సామోపాయం చాటున తయారుచేసిన విముక్తిసైన్యాలు రంగంలో దూకుతాయి. దానితో విముక్తి ప్రారంభమౌతుంది.

ఈ విధంగా, ఇంతస్పష్టంగా, ఈ కమ్యూనిస్టు పార్టీ విధాన మేమిటో అర్థమౌతూవుండగా, ఇది జయప్రద మెట్లా అవుతుందన్న అనుమానం చాలామందికి వుంటుంది. జయప్రదం కాకపోయేమాట నిజమే అయినా, ఇండియాలో ఈ కమ్యూనిస్టు మార్గాలంటే ఏమిటో తెలియనివాళ్లు చాలామంది వున్నారన్న సంగతి మనం గుర్తించవలసివుంది. అటువంటివారికిగాను ఈ మార్గాలను బాగా విశదంచేయ వలసివుంది. ఒక విజ్ఞాని చెప్పినమాటలను యిచట పేర్కొ వడం ఉచితం కాకపోదు. కమ్యూనిస్టులు దౌర్జన్యపద్ధతు లను వదలి ప్రజాస్వామ్య విధానాన్ని అర్థంచేసుకోవడ మున్నూ, దున్నపోతులు ఈనడమున్నూ ఒకేసారి జరుగుతా యని ఆ విజ్ఞుడు అన్నాడు.



## సోషలిస్టులకు భంగపాటు.

ఇక ఈ కమ్యూనిస్టుల సంయుక్తసంఘటనా విధానం ఎంతవరకు ఫలిస్తుందో చూద్దాం. సోషలిస్టుపార్టీ 1935 లో వామపక్షాల సంయుక్తసంఘనకోసం ప్రయత్నించినప్పుడు, శ్రీ పి. సి. జోషి వున్నట్లుండి, సిగ్గువదలి, శ్రీ జయప్రకాశ్ నారాయణ్‌ను మోసగించాడు. ఆ విషయాన్ని సోషలిస్టులు గాని, శ్రీ జయప్రకాశ్ నారాయణ్ గాని ఎన్నడూ మిరచి పోలేరు. 1941 లో ఒక కరపత్రంలో శ్రీ జోషీ చేసిన మోసాన్ని అద్భుతంగా వివరిస్తూ, కమ్యూనిస్టుపార్టీ వంటి పార్టీతో సంఘటన అంటూ ఆలోచించడంకన్నా బుద్ధి తక్కువతనం యింకోటి లేదని ఆయన అందు స్పష్టంచేశాడు. అయినా శ్రీ జయప్రకాశ్ నారాయణ్ కూడా ఈ విష యంలో జాగ్రత్తపడివుండటం అవసరం.

ఇక ఈ కమ్యూనిస్టు ఉపద్రవాన్ని ప్రజాస్వామ్య పద్ధతులలో అరికట్టడానికి అవలంబించదగు మార్గాలను చూద్దాం :

(1) జబ్బు యేమిటో తెలుసుకోని దాన్ని అరికట్ట కుండా, పట్టిచిహ్నాలనుబట్టి మందు వాడడం యోగ్యం కాదు. కాబట్టి కమ్యూనిస్టు పార్టీవారి అనుచరులను మరో పరాయిదేశ యోగక్షేమాలకోసం, లాభంకోసం పాటుపడు తున్న పంచమాంగదళంగా ప్రకటించాలి.

(2) ఈ కమ్యూనిస్టు ఉపద్రవమంటే యేమిటో ప్రజ లలో విరివిగా ప్రచారం చేయాలి.

* * *

దేశంలో కమ్యూనిస్టు ఉపద్రవాన్ని తొలగించడంలో ఇండియాకు ఇంతకంటె మంచిమార్గం మరొకటి లేదు.

—ఇండియా నేషనల్ ప్రెస్ సిండికేటు సౌజన్యంతో.

Commercial Printing & Publishing House
46, Armenian Street, G. T., Madras 1.